స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పొరబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమర్షియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999–49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ ఆవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999–64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో

తెలంగాణ భేష్

మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాలతోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హాసెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టినట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.

టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్డీటీవీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకొని మాట్లాడుతున్న ఓరుగల్లు కవి రామా చంద్రమౌళి

రామా చంద్రమౌళికి 'జీవన సాఫల్య పురస్కారం'

పోచమ్మమైదాన్, నవంబర్ 26 : వరంగల్‌కు చెందిన ప్రముఖ కవి, కథా రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రొఫెసర్ రామా చంద్రమౌళి 'జీవన సాఫల్య పురస్కారం' అందుకున్నారు. మధ్యప్రాచ్య అరబ్ దేశ రాజధాని దోహ (ఖతార్) వేదికగా జరిగిన 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాన్ని వంగూరు ఫౌండేషన్, అమెరికా, ఆంధ్ర కళావేదిక ఖతార్ సంయుక్తంగా ఆయనకు అందజేసి గౌరవించారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సదస్సులో డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, జొన్నవిత్తుల రామలింగేశ్వర్‌రావు, డాక్టర్ వంశీరామరాజు, వెంకప్ప భాగవతుల చేతులమీదుగా సత్కారంతోపాటు అవార్డును అందుకున్నారు. 'మదర్స్ రూం, శిశువు చిత్రనిద్ర' పుస్తకాలను ఇదే వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మభూషణ్ ఆచార్య లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సాహితీ సౌరభాలు వెదజల్లేలా దోహా వేదికగా ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.

ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కేడీసీసీబీ సీఈవో ఎన్ సత్యనారాయణరావు, చిత్రంలో చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

నిమ్స్ నెఫ్రాలజీ ప్రొఫెసర్‌కు అరుదైన సత్కారం

నిమ్స్ నెఫ్రాలజీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజ్‌కు అరుదైన సత్కారం లభించింది. జోధ్‌పూర్ ఎయిమ్స్‌లో జరిగిన నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 64వ స్నాతకోత్సవంలో భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ చేతుల మీదుగా ఎమినెంట్ సైంటిస్ట్ ఫెలోషిప్‌ను అందుకున్నారు. – ఖైరతాబాద్, నవంబర్ 26

హైదరాబాద్‌లో చెప్పిందొకటి.. ఢిల్లీలో చేసిందొకటి!

- ఢిల్లీ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం లేదన్న సీఎం
- కాంగ్రెస్ నేతలను కలిసి, కార్యక్రమాల్లో పాల్గొన్న రేవంత్

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): 'నేను ఈ రోజు ఢిల్లీకి వెళ్తున్నాను. ఈ పర్యటనకు రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యం లేదు. లోక్‌సభ సమావేశాల్లో పాటించాల్సిన వ్యూహంపై రాష్ట్ర ఎంపీలతో చర్చించి, అందుబాటులో ఉన్న కేంద్ర మంత్రులను కలిసి నిధులు రాబడతాం'.. సోమవారం తన నివాసంలో ప్రెస్‌మీట్ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇవి. కానీ, చేసిన ప్రకటనకు భిన్నంగా ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, ప్రియాంకగాంధీ తదితరులను కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సంవిధాన్ రక్షక అభియాన్' కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్‌రెడ్డి, రాజ్‌నాథ్‌సింగ్‌ను సీఎం బృందం కలిసింది. దీంతో సీఎంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్‌లో ఒకటి చెప్పి, ఢిల్లీ వెళ్లాక మరొకటి చేస్తున్నారంటూ పలువురు మండిపడుతున్నారు. కేంద్ర మంత్రులను కలుస్తానని చెప్పి కాంగ్రెస్ నేతలతో మంతనాలు ఎందుకు జరిపారని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు సంబంధించి ఏం చర్చించారో, ఏం సాధించారో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

కుల గణన సర్వే 92 శాతం పూర్తి

'దేశవ్యాప్తంగా కులగణన' అనేది కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే మూడో దశ సామాజిక న్యాయ ఉద్యమమని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మొదటి దశలో నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ వరకు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, బ్యాంకుల జాతీయీకరణ వంటివి సాధిస్తే, రెండో దశలో రాజీవ్‌గాంధీ హయాంలో 18 ఏండ్లకే ఓటు హక్కు, మండల్ కమిషన్ నివేదిక వంటివి పూర్తయ్యాయని, ఇప్పుడు మూడో దశలో సోనియా గాంధీ, మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో కులగణన ప్రారంభం అయిందని తెలిపారు. తెలంగాణలో నిర్వహిస్తున్న సర్వే 92 శాతం పూర్తయిందని వివరించారు.

జస్టిస్ జగన్నాథరావు మృతికి సంతాపం

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జగన్నాథరావు మృతికి సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. పలు న్యాయస్థాయాల్లో పనిచేసిన ఆయన కీలక కేసుల పరిష్కారంలో తనదైన ముద్రవేశారని కొనియాడారు. జగన్నాథరావు కుమారుడు, జార్ఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణకు

మరో పోరాటం

సీపీఎస్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ పరశురామ్

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): రాజ్యాంగ పరిరక్షణకు యావత్ ప్రజానీకం మరో పోరాటానికి సిద్ధం కావాలని కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి (సీపీఎస్ఎస్) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ పిలుపునిచ్చారు. సీపీఎస్ఎస్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద మంగళవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ అంబేద్కర్ లేకుంటే భారత రాజ్యాంగమే లేదని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే దేశంలోని పౌరులందరూ సమాన హక్కులు పొందుతున్నారని పేర్కొన్నారు. అయినా, గణతంత్ర దినోత్సవాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకపోవడం, ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ ఫొటోనూ కరెన్సీ నోట్లపై ముద్రించకపోవడం చరిత్రను వక్రీకరించడమేనని తెలిపారు. ప్రస్తుత పాలకులు రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని, రాజ్యాంగ పరిరక్షణకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎస్ఎస్ సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ సంజీవ, శ్రీను, చంద్రహస్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 574 అర్జీలు

హైదరాబాద్, నవంబర్ 26(నమస్తే తెలంగాణ): మహాత్మాజ్యోతిబా పూలే భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో 574 అర్జీలు స్వీకరించినట్టు ప్రజాపాలన ప్రత్యేకాధికారి దివ్య ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధికంగా మైనార్టీ వెల్ఫేర్ శాఖకు 198, విద్యుత్ సమస్యల పరిష్కారానికి 99, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 98, రెవెన్యూకు 55, ప్రవాసీ ప్రజావాణికి 4, ఇతర శాఖలకు 94 దరఖాస్తులు వచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ జీ చిన్నారెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారని తెలిపారు.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైకోర్టు ఆవరణలో జరిగిన వేడుకలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తదితరులు

రాజ్యాంగం మన జీవన మార్గం

- దేశ నాగరికతకు ప్రతిరూపం
- గవర్నర్ జిష్ణుదేవ వర్మ
- హైకోర్టులో రాజ్యాంగ వేడుకలు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): రాజ్యాంగం మన జీవన మార్గమని, దేశ నాగరికతకు ప్రతిరూపమని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైకోర్టు ఆవరణలో జరిగిన వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. రాజ్యాంగ పరిషత్ చైర్మన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తోపాటు ఎంతో మంది ప్రముఖుల లోతైన కృషితో రాజ్యాంగం ఏర్పడిందని, రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ప్రజాస్వామ్య బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరునిపై ఉన్నదని స్పష్టం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే మాట్లాడుతూ.. అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సమాన హక్కులు కల్పిస్తున్న మన రాజ్యాంగం దేశ సమగ్రతకు, సమైక్యతకు దోహదపడుతున్నదని చెప్పారు. అనంతరం పలువురు సీనియర్ న్యాయవాదులను సన్మానించారు. హైకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు, బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ నరసింహారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు దీప్తి, కార్యదర్శి శాంతి భూషణ్, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రత్యేక రైళ్ల రాకపోకలు పొడిగింపు

నర్సాపూర్-బెంగుళూరు మధ్య సర్వీసులు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో నర్సాపూర్-బెంగుళూరు స్టేషన్ల మధ్య రెండు ప్రత్యేక రైళ్లను పొడిగించినట్లు మంగళవారం రైల్వే అధికారులు తెలిపారు. ఈ నెల 29 నుంచి డిసెంబర్ 28 వరకు ప్రత్యేక రైళ్ల రాకపోకలు కొనసాగుతాయని పేర్కొన్నారు. టికెట్లు, రిజర్వేషన్ల కోసం ఎస్సీఆర్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు తెలిపారు.

SUPER HIT... నేడే చూడండి



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.55,5.35,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,11.05PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.45,1.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,7.45,11.10
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,8.00,11.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,10.50PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.40,1.55,4.30,11.20
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.40,1.05
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.00,4.45,11.10PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,11.10PM
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 4.00PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.05,7.35 PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.05,1.30,7.25,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 3.00,9.50PM
INOX సత్యనెక్సెస్ మాల్ - కవాడిగూడ 1.00,7.15
లక్ష్మీ - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
తాఖ్బూరి - ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00
AMB ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి 9.45,4.05,7.10,10.25
అమీర్‌పేట్ 10.10,1.10,7.40,10.30
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,6.30PM
INOX అశోక - మైజంక్షన్ 9.50,1.15,7.30,10.55
AMR ఎఎంఆర్ సినిమాస్ ఎ/సి - మౌలాలి 10.00,1.10,4.30,7.45,9.45,11.00
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.15,10.15PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 4.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.45,7.15 PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.25,1.30,4.40,7.45,10.30
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.40,4.30,7.40,10.50
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.20,1.30,4.35,7.40,10.35
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20PM
ASIAN రాధిక - కాప్రా 1.35,4.40,7.45,11.00
సినీప్లానెట్ - కొంపల్లి 10.20,1.20,4.35,7.40,10.45
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 4.10,10.50 PM
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 1.20,7.30,10.50PM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.10,7.30PM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి 4.50,10.50
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.00,4.40,10.50
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 10.40,4.40PM
టివోలి - సికింద్రాబాద్ 10.20,4.20PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.30,4.45,7.35,10.35
చందానగర్ 10.25,1.20,4.35,7.45,10.55
జెమిని ఎ/సి - వరంగల్ | రాజేష్ ఎ/సి - గోదావరిఖని | లక్ష్మీ ఎ/సి - మహబూబాబాద్
తిరుమల ఎ/సి - ఖమ్మం | వెంకటేశ్వర - దేవరకొండ | శ్రీనివాస ఎ/సి - వనపర్తి
ఏషియన్ ప్యారడైజ్ - కరీంనగర్ | పార్థసార్థి ఎ/సి - కల్వకుర్తి | వసుంధర ఎ/సి - భువనగిరి
GLOBAL CINEMAS RELEASE

BIGGEST BLOCKBUSTER 4వ వారం

సంధ్య 35 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 2.45(ఒక్క ఆట)
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
తాఖ్బూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.15
వెంకటరమణ ఎ/సి - అబిడ్స్ 11.00AM
శ్రీరాములు - మూసాపేట్ 2.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 2.30,6.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 2.15,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
నర్తకి - అల్వాల్ 11.302.30,6.30,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.302.30,6.30,9.30

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.25,5.00,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.00,4.45,7.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.35,10.50 PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,4.05,11.00
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.10,7.40,11.10 PM
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,7.30,10.55
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.40,1.00,4.35PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.05,4.35,11.00PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00, 4.00 PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.00,7.00 PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 4.10,10.50 PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 9.30,1.00,11.05
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 1.40,11.20 PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.10,4.10,10.45PM
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.30,1.55,4.25,7.35,11.00
Cinépolis సుధ - శాలిబండ 11.00,10.55 PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,4.10PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40 PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.15,2.50,6.25,10.00
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 2.45 PM
INOX సత్యనెక్సెస్ మాల్ - కవాడిగూడ 11.55,7.50,10.40
INOX అశోక ఎ/సి - మైజంక్షన్ 11.25,2.50,6.25,10.10
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.00,7.30,10.50
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.00,4.20,7.30
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,4.20,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.20,4.30,10.40
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.05,4.10,10.30
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.45,1.45,4.45, 7.45,10.45 PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.00,4.00,7.20
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.00,10.45 PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.15
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.25,1.30,4.35,7.30,10.50
AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.55,4.25,7.00,10.30
ఎఎఎ - అమీర్‌పేట్ 1.15,7.10,10.20 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.25,7.35,10.40
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.10,1.25,4.20,7.40,10.35
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 7.15 PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 1.25,7.30 PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.35,1.25,4.30,10.50
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 1.00,4.10,7.20,10.30
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00AM,6.00PM
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 2.30,9.30 PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.15,1.20,4.20,7.20,10.50
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.40,7.40,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30,2.05,4.50,7.40
జెపి ఎ/సి - చందానగర్ 10.25,4.35,7.30,10.40

పివిఆర్ఎస్2 సినిమాస్ - వరంగల్ | శ్రీదేవి మాల్ - హన్మకొండ | రాఘవ - మిర్యాలగూడ | ప్యారడైజ్ - కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్ | అశోక - హన్మకొండ | ప్రియ 70 - కామారెడ్డి | సాయిదత్త 35 - మెదక్
ముక్తా శ్రీనివాస - కరీంనగర్ | శ్రీనివాస - ఖమ్మం | పివిఆర్ జెఆర్ మాల్ - ఆర్మూర్ | మల్టీప్లెక్స్ - గద్వాల్
SVC ప్రతిమ - కరీంనగర్ | కృష్ణకళామందిర్ - జనగాం | శ్రీనివాస - హుజూర్‌నగర్ | విష్ణురామ్ - కోదాడ
నటరాజ్‌డీలక్స్ - ఆదిలాబాద్ | సాయిరాం - అచ్చంపేట | విశ్వరూప - కొత్తగూడెం | తిరుమల - సూర్యాపేట
శ్రీనివాస - మహబూబ్‌నగర్ | సినీమ్యాక్స్ - వికారాబాద్ | దుర్గ 70 - జగిత్యాల | శాంతమహల్ - తాండూర్
ఏషియన్ గీతా - నిజామాబాద్ | అన్నపూర్ణ - హుజూరాబాద్ | రుక్మిణి - సంగారెడ్డి | తిరుమల - నిర్మల్
పివిఆర్‌వేణు - నిజామాబాద్ | రాఘవేంద్ర - మక్తల్ | జెమినీగోల్డ్ - మంచిర్యాల | మిరాజ్ సినిమాస్ - రాయచూర్
నటరాజ్ - నిజామాబాద్ | అశ్వినీకళామందిర్ - తొర్రూర్
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ | వెంకటేశ్వర - సిద్దిపేట
GLOBAL CINEMAS LLP